క్లుప్తంగా

వారెవ్వా.. ఎలమంద



కొత్తగూడ : వేసవి సెలవుల్లో పిల్లలు తల్లి దండ్రులకు పనుల్లో సాయం చేయడం పరిపాటి. కొందరు వయసుకు మించిన పనులు చేస్తూ ఆశ్చర్యానికి గురి చేస్తుంటారు. నడవలేకపోతున్న గొర్రె పిల్లను బాలుడు భుజాలపై మోస్తూ మిగతా వాటిని పొలాల్లో మేపుతూ 'వారెవ్వా.. ఎలమంద..' అనిపించుకుంటున్న దృశ్యాన్ని మండలంలోని కొత్తపల్లిలో 'సాక్షి' క్లిక్‌మనిపించింది.

గడ్డివాములు దగ్ధం

కేసముద్రం : విద్యుద్ఘాతంతో గడ్డివాములు దగ్ధమైన ఘటన మండలంలోని ధన్నసరి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కొండా సారంగం, వెంకన్నలకు చెందిన రెండు గడ్డివాముల మీదున్న విద్యుత్ తీగలు ఒకదానికి మరొకటి తాకడంతో నిప్పురవ్వలు ఎగిసిపడి గడ్డికి అంటుకున్నాయి. మంటలను చల్లార్చే ప్రయత్నం చేసినా గడ్డివాములు పూర్తిగా దగ్ధమైంది.

రేషన్ బియ్యం పట్టివేత

గార్ల : మండలంలోని దుబ్బతండాకు చెందిన వాసం ముత్తయ్య ఇంట్లో నిల్వ చేసిన 3 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ముత్తయ్య గ్రామంలో తక్కువ రేటుకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ ధరకు అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు.

పెళ్లి ఊరేగింపులో ముగ్గురిపై దాడి

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని గోపాలపురం కాలనీ వద్ద పెళ్లి ఊరేగింపులో ముగ్గురిపై దాడి చేసిన ఘటనలో బాధ్యులైన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు టౌన్ ఎస్సై వి.విజయ్ రాంకుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి కాలనీకి చెందిన ఆది వెంకన్న కొడుకు సాయి పెళ్లి ఊరేగింపు కొనసాగుతుండగా శంకరబోయిన ఉప్పలయ్య, మహేష్, భార్గవ్‌లపై దొంతరబోయిన పవన్, చంద పండు, సాయితేజ దాడి చేసి గాయపర్చారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీకి విఫలయత్నం.. దొంగ పరార్

మహబూబాబాద్ రూరల్ : దొంగ చోరీకి యత్నించి మనుషుల అలికిడికి జడిసి పరారైన ఘటన జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో చోటు చేసుకుంది. ఆ కాలనీలో చోరీ చేసేందుకు వచ్చిన ఆగంతకుడు ఓ ప్రైవేట్ స్కూల్ ఎదుట తన ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేసి పాఠశాల పక్కింట్లోకి చొరబడి కరెంటు ప్లగ్ తీసేశాడు. కరెంటు పోవడంతో ఇంట్లోని వ్యక్తులు బయటకు రావడంతో దొంగ పరారయ్యాడు. గమనించిన ఆ ఇంట్లోని వ్యక్తులు డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో కురవి సెకండ్ ఎస్సై మధు బాబు, బ్లూ కోల్ట్స్ పీసీలు సుధీర్, రాంబాబు అక్కడకు చేరుకుని దొంగను పట్టుకునేందుకు యత్నించారు. ఆగంతకుడి షూ, బట్టలు, కళ్లద్దాలు, చార్జింగ్ పెట్టి ఉంచిన సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడంతోపాటు సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు సేకరించారు. కొన్ని రోజులుగా కాలనీలో దొంగలు చోరీకి యత్నిస్తున్న విషయం తెలిసిందే. వారం రోజుల క్రితం ఓ ఇంట్లో ఐదున్నర తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యారు. పోలీసులు రాత్రివేళల్లో పెట్రోలింగ్ పెంచాలని, చోరీల నుంచి కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

అనుమతి లేకుండా వెంచర్లు చేయొద్దు



గూడూరు : ప్రభుత్వ అనుమతులు, లేఔట్ లేకుండా వెంచర్లు చేయొద్దని గ్రామ పంచాయతీ కార్యదర్శి భీమానాయక్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని మానుకోట ప్రధాన ఎన్‌హెచ్ పక్కన కొత్తగా ఏర్పాటైన వెంచర్‌లో ఆయన శనివారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించి మాట్లాడారు. మండల కేంద్రంలో ఇష్టారీతిన కొందరు లేఔట్, జీపీ అనుమతి లేకుండా ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని తెలిపారు. లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్ : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వి.రాధాకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 19లోగా ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ టెన్త్ పాసైన విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో సంప్రదించాలని సూచించారు.

సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పాలన



మరిపెడ : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూర రవికుమార్



మహబూబాబాద్ రూరల్ : ర్యాలీలో సర్పంచ్ వినోద రమేశ్, తదితరులు



పెద్దవంగర : సీఎం, మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ, తదితరులు

● మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూర రవికుమార్

మరిపెడ : తెలంగాణ ఏర్పడ్డ తర్వాత గడచిన పదేళ్లలో సమగ్రాభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ పాలన సాగిస్తోందని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర రవికుమార్ తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సుపరిపాలన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చినవే కాకుండా పేదల అవసరాలను గుర్తించి అనేక పథకాలను తీసుకొచ్చి ఆదుకుంటున్నట్టు తెలిపారు. తండాలు పంచాయతీలుగా, పంచాయతీలు మున్సిపాల్టీలుగా అభివృద్ధి చెందాయని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్లు పానుగోతు సుజాత వెంకన్న, ఎడెల్లి పరశురాములు, స్రవంతి భద్రయ్య, కిషన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని సాదు తండా పంచాయతీ పరిధిలో సుపరిపాలన దినోత్సవ ర్యాలీ నిర్వహించగా సర్పంచ్ భూక్య వినోద రమేశ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ శాంతి, జీపీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు హరిలాల్, శంకర్, పుల్లయ్య, గణేష్, పార్వతి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పీటీసీ జ్యోతిర్మయి, తహసీల్దార్ రమేశ్‌బాబు, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు ఐలయ్య, రామచంద్రయ్య శర్మ, తదితరులు పాల్గొన్నారు.



దంతాలపల్లి : కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ ఉమ మల్లారెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి

దంతాలపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో, కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బాధ్యులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఓల్యాద్రి ఉమ మల్లారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాల్సిందే

● సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్‌సారథి

నెహ్రూసెంటర్ : పేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలివ్వాల్సిందేనని సీపీఐ సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్‌సారథి స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన «జమీన్.. జవాబ్‌» సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేలాది ఎకరాల ప్రభుత్వ భూములున్నా బీఆర్‌ఎస్ ప్రభుత్వం రియల్టర్ల చేతుల్లో కీలుబొమ్మగా మారిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములను కాపాడడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పేదలు సొంత ఇల్లు లేక, అద్దె చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల హామీ అటకెక్కిందని ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల కోసం ఈనెల 20న పేదలతో తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేయిస్తామని చెప్పారు. సభలో పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, తండ సందీప్, రవీందర్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

'మున్నేరు'లో జలకాలాట..

దోర్నకల్ : మండల కేంద్ర సమీపంలోని మున్నేరు వాగు వేకువజామున ఈతకు వచ్చే వారి జలకాలాటలతో కళకళలాడుతోంది. ప్రతిరోజూ తెల్లవారుజామునే డోర్నకల్, ఉయ్యాలవాడ, చాప్లా తండా, బుద్ధారం తదితర గ్రామాలకు చెందిన జనం ఈత కోసం మున్నేరు వాగుకు వస్తున్నారు. వ్యాయామం కోసం కొందరు, ఈత నేర్చుకునేందుకు కొందరు ఉత్సాహం చూపుతుండడంతో సందడి నెలకొంది. గతంలో లేనివిధంగా వేసవి కాలం మొత్తం కట్ట నిండుగా నీరు ఉండటంతో నిత్యం జనంతో కళకళలాడుతోంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు మున్నేరు వాగు ఈతగాళ్లకు నెలవుగా మారుతోంది.

హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న అజ్మీర వెంకన్న

గార్ల : మండలంలోని పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంలో ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీఎస్పీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ సమస్యను మండలంలో ప్రధానమైనదిగా చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందన్నారు. నిర్మాణం విషయాన్ని జిల్లా మంత్రికి, ఎంపీకి, ఎమ్మెల్యేకు, మండల ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఎన్నికల హామీగానే నిలుస్తోందని ధ్వజమెత్తారు. బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

బయ్యారం : మండల కేంద్రంలో పీవైఎల్ ఆధ్వర్యంలో శనివారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని తుంగలో తొక్కిందని మండిపడ్డారు. మతోన్మాదాన్ని సృష్టిస్తోందని ధ్వజమెత్తారు. మతోన్మాదం, ఫాసిజం, నూతన జాతీయ విద్యా విధానంలో కాషాయీకరణలకు పాల్పడుతోందని చెప్పారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.రాకేష్, పీవైఎల్ నాయకులు ప్రభాకర్, లక్ష్మీనారాయణ, మహేష్, మురళీ, మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సుఖ ప్రసవాలు



కేసీఆర్ కిట్ అందజేస్తున్న డాక్టర్ రాజ్‌కుమార్

గార్ల : ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సుఖ ప్రసవాలు జరుగుతాయని స్థానిక సీహెచ్‌సీ వైద్యుడు రాజ్‌కుమార్ జాదవ్ తెలిపారు. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన మల్లు ఉమకు శనివారం తెల్లవారుజామున నార్మల్ డెలివరీ చేశారు. ఆమె మగ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం ఆమెకు డాక్టర్ రాజ్‌కుమార్ కేసీఆర్ కిట్ అందజేసి మాట్లాడారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఎక్కువగా ఆపరేషన్లు చేస్తున్నట్టు తెలిపారు. ప్రైవేట్ డాక్టర్లు నార్మల్ డెలివరీ చేయడంలో ఆసక్తి చూపడం లేదన్నారు. ఆపరేషన్‌తో ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే చేరాలని సూచించారు. కార్యక్రమంలో స్టాఫ్‌నర్స్ స్రవంతి, ఏఎన్‌ఎం జ్యోత్స్న, ఆశా వర్కర్, వైద్య సిబ్బంది ఉమ, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

మరిపెడ : బహుజన సిద్ధాంత శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు కోరారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలోని కరుణ ఫంక్షన్ హాలులో పార్టీ డోర్నకల్ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తామన్నారు. రారు. సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జినక కృష్ణమూర్తి, గుగులోతు బాసునాయక్, నాయకులు ప్రవీణ్‌కుమార్, బాషిపంగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కురవి : సీరోలు మండలంలోని కొత్తూరు(సీ) గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ యానాల భిక్షమయ్యను కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రాంచంద్రునాయక్ శనివారం పరామర్శించారు. భిక్షమయ్య కాలుకు ఇటీవల శస్త్రచికిత్స జరిగిన క్రమంలో రాంచంద్రునాయక్ గ్రామంలోని ఆయన నివాసానికి చేరుకుని మాట్లాడారు. రాంచంద్రునాయక్ వెంట యానాల విజయ్‌కుమార్, సొడం భిక్షపతి, వీరిశెట్టి శ్రీను తదితరులున్నారు.

ఏజెన్సీ గౌడ కులస్తులకు రుణాలివ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న మండ రవి

గార్ల : బీసీ కులాల వృత్తిదారులకు రుణ మంజూరీ పథకంలో ఏజెన్సీ గౌడ కులస్తులకు రుణాలివ్వాలని కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు మండ రవి, కోల కుమార్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గౌడ కులస్తులకు రుణం సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న గార్లలో భారీ ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. ప్రదర్శనను విజయవంతం చేయాలని గౌడ కులస్తులను కోరారు. సమావేశంలో నాయకులు కత్తి సత్యం, తాళ్లపల్లి కృష్ణ, తోడేటి శ్రీను, టి విజయరాముడు, టి.రవి, నాగరాజు, ఈశ్వర్‌లింగం తదితరులు పాల్గొన్నారు.

నివాళి

పెద్దవంగర : మండల కేంద్రంలోని కొత్త మహారాజుల కాలనీకి చెందిన పంచాయతీ ఉద్యోగి మృతదేహానికి సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మి రాంచంద్రయ్య శర్మ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే రూ.5 వేల సాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ రాము, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, వార్డు సభ్యులు చిలుక రజిత భిక్షపతి, మాజీ ఎంపీటీసీ బక్కమ్మ, నాయకులు యాకయ్య, భిక్షం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

దంతాలపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ సెకండరీ స్కూల్‌లో 1991–92 విద్యాసంవత్సరంలో 10 తరగతి చదివిన విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 31 సంవత్సరాల కిందటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు శర్మ, విజయ్‌కుమార్, అంతిరెడ్డి, హర్షవర్ధన్, పూర్వవిద్యార్థులు వెంకన్న, సురేశ్, అశోక్, వెంకన్న, పద్మ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

నెల్లికుదురు : మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లిలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య వార్డు సభ్యులతో కలిసి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బొల్లు మురళి, జెల్ల సోమయ్య పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్పించాలి

కురవి : పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని సామాజిక కార్యకర్త బోడ వినోద్‌కుమార్ కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తూరు(జీ) శివారులోని తాట్యతండా గ్రామ పంచాయతీలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం డి.పద్మ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ పలువురు తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సదుపాయాలను వివరించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అరుణ బాయి, ఆయా బుజ్జి పాల్గొన్నారు.

సత్కారం



కురవి : మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనకు సహకరించిన దాత, మేస్త్రీ, వడ్రంగి కుటుంబాలను బొడ్రాయి ఎదుట శ్రీ వీరభద్రస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం రాత్రి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ఈనెల 5 నుంచి బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకలు నిర్వహించామన్నారు. అనంతరం బొడ్రాయి దాత బుక్కా వీరన్నను, గద్దె నిర్మాణ మేస్త్రీ బుడమ యాదగిరిని, యూపస్తంభం నిర్మాణ మేస్త్రీ దూదికట్ల శ్రీనివాసాచారిలను నూతన వస్త్రాలు అందచేసి దుశ్శాలువాలతో సత్కరించారు. బొడ్రాయి ఉత్సవాలకు సహకరించిన అందరికీ దాత వీరన్న కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన



మరిపెడ రూరల్ : పూజ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్, తదితరులు



డోర్నకల్ : విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న అర్చకులు



బయ్యారం : బోనాలతో వస్తున్న మహిళలు

● ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రత్యేక పూజలు

మరిపెడ రూరల్ : మండలంలోని స్టేజితండ గ్రామ పంచాయతీ పరిధిలోని కుడియతండలో బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసీ శారద రవీందర్‌నాయక్, ఓడీసీఎంఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ బీమానాయక్, మాజీ ఎంపీపీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : మండలంలోని దాట్లలో బొడ్రాయి పండుగ ప్రారంభమైంది. ఉదయం 6 గంటల నుంచి గణపతి పూజతో వేడుకలు ప్రారంభయ్యాయి. నేడు (ఆదివారం) ఆడబిడ్డలతో విగ్రహాలకు జలాదివాసం, ధాన్యాధివాసం, కలశ పూజ, హోమాలు, యాగశాల ప్రవేశాలు జరుగుతాయి. అలాగే రేపు (సోమవారం) పుష్పదివాసం, ధాన్యదివాసం, యజ్ఞాలు, లక్ష్మి పూజ, కుంకుమార్చనలు, గ్రామం చుట్టు పొత్తిపోయుట ఉంటాయి. 13న శివాలయ ధ్వజస్తంభం, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ, నాభిశిల (బొడ్రాయి) మంత్ర ప్రతిష్ఠాపన, మహా అన్నదానం నిర్వహిస్తారు. చివరగా 14న తెల్లవారుజామున 2 గంటల నుంచి బలిహరణం, బోనాల సమర్పన ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

దోర్నకల్ : మండలంలోని తోడేళ్లగూడెం గ్రామ సమీపంలోని కట్ట కింద శ్రీముక్కుడు ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శనివారం విగ్రహ పునఃప్రతిష్ఠాపన వేడుకలు నిర్వహించారు. శ్రీముక్కుడు ముత్యాలమ్మతల్లి, పోతురాజు విగ్రహాలను పునఃప్రతిష్ఠించారు. తోడేళ్లగూడెం, పరిసర గ్రామాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో హాజరు కావడంతో ఆలయం కిటకిటలాడింది. కార్యక్రమంలో సర్పంచ్ పగడాల అంజయ్య, ఎంపీటీసీ ఎలమద్ది లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు జగన్‌మోహన్‌రావు, వెంకటేశ్వర్లు, పవన్‌కుమార్, లింగనబోయిన వెంకన్న, సహదేవ, చక్కల నాగేశ్వర్‌రావు, తాళ్లూరి మాధవ్, పంగం ముదాకర్, చిన్నారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కంఠమేశ్వర ఆలయంలో బోనాలు

బయ్యారం: కంఠమేశ్వరుని పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని కంఠమేశ్వర ఆలయంలో గౌడ కులానికి చెందిన మహిళలు శనివారం బోనాలు సమర్పించారు. బయ్యారం, రంగాపురం, జగ్గుతండా గ్రామాల నుంచి ఊరేగింపుగా కంటమేశ్వరాలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ కులపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదుకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

● టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి

మహబూబాబాద్ అర్బన్ : ఈనెల 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 17 వరకు చేపట్టిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడంతోపాటు అన్ని పాఠశాలలనూ 'మన ఊరు–మన బడి'లో చేర్చి అభివృద్ధి చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కారదిర్శి షేక్ యాకుబ్, ఉపాధ్యాయులు స్వప్న, నాగమల్లయ్య, వెంకటేశ్వర్లు, జనార్దన్, చారి, మంజుల, హరినాయక్ పాల్గొన్నారు.

కేసీఆర్, ఎర్రబెల్లి చిత్రపటాలకు పాలాభిషేకం



తొర్రూరు : పాలాభిషేకం చేస్తున్న నాయకులు



నెహ్రూ సెంటర్ : మంద కృష్ణ చిత్రపటానికి..

తొర్రూరు : వికలాంగులకు పింఛన్ పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీఎంగా కేసీఆర్ బాధ్యలు చేపట్టాక రూ.500లు నుంచి రూ.4 వేలకు పింఛన్ పెరుగుతూ వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, నాయకులు నకిరకంటి కొమురయ్య, శ్రీనివాస్, వికలాంగుల సంఘం నాయకులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ చిత్రపటానికి..

నెహ్రూసెంటర్ : సీఎం కేసీఆర్ వికలాంగులకు పింఛన్ పెంచుతూ ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ చిత్రపటానికి జిల్లా కేంద్రంలోని లూయీ బ్రెయిలీ వికలాంగుల కాలనీలో వికలాంగులు, ఎంఎస్పీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య మాట్లాడారు. పింఛన్ పెంపు కోసం మంద కృష్ణ పోరాడారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు చలగోల వెంకన్న, బుడిగె శ్రీరాములు, కొండ వెంకటేశ్వర్లు, పద్మ, జ్యోతి, నవీన్, అంజయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

ధైర్య సాహసాలతో ఆత్మరక్షణ



మాట్లాడుతున్న షీ టీమ్ ఎస్సై సునంద

● షీ టీమ్స్ ఎస్సై సునంద

మహబూబాబాద్ రూరల్ : ధైర్య సాహసాలతో ఆత్మరక్షణ సాధ్యమని షీ టీమ్స్ ఎస్సై సునంద తెలిపారు. సీసీఎస్ సీఐ గంద్రి మోహన్ ఆధ్వర్యంలో మండలంలోని అయోధ్య గ్రామంలో షీ టీమ్, ఏహెచ్‌టీయూ, భరోసాపై శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై సునంద మాట్లాడారు. మానవ అక్రమ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, డయల్ 100, షీ టీమ్స్ వాట్సప్ నంబర్లు 87126 56935, 79011 42009, తదితరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ టీమ్, ఏహెచ్‌టీయూ, భరోసా సిబ్బంది అరుణ, రమేష్, ఊర్మిళ, సుప్రజ, మౌనిక, సర్పంచ్ కోల సత్యం, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గద్దల గాంధీ పాల్గొన్నారు.

'ఏం సాధించారని ఉత్సవాలు'

నెహ్రూసెంటర్ : పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు, హామీలు అమలు చేయకుండా ఏం సాధించారని ఉత్సవాలు నిర్వహిస్తున్నారని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించారని తెలిపారు. ఈనెల 12న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు పైండ్ల యాకయ్య, రాపాక శంకరయ్య, నేరెళ్ల బలరాం తదితరులు పాల్గొన్నారు.